


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా

శుక్రవారం 08-05-2026 పేజీలు : 05




## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న

● న్యాయమూర్తి నాగరాజు

గద్వాల, మే 07( విజన్ ఆంధ్ర):ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గురువారం గద్వాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఏ నాగరాజు సతీసమేతంగా సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో పూజలు అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రం చిత్రపటాన్ని న్యాయమూర్తికి బహుకరించారు. ఈ సందర్భంగా దేవాలయానికి విచ్చేసిన న్యాయమూర్తికి దేవాలయ చరిత్ర గురించి ఆలయ చైర్మన్ వివరించారు.

## స్నేహానికి నిలువెత్తు నిదర్శనం..

- కుమార్తె పెళ్లికి అండగా నిలిచిన మిత్రబృందం
- తండ్రి స్థానంలో నిలబడి వధువును మెట్టినింటికి సాగనంపిన స్నేహితులు



అయిజ, మే 07 (విజన్ ఆంధ్ర):మనిషి దూరమైనా.. మానవత్వం దూరం కాదని, స్నేహం కాలానికి అతీతమని మరోసారి నిరూపించారు అయిజ పట్టణానికి చెందిన 1987-88 బ్యాచ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. కీర్తిశేషులు కంసలి లక్ష్మీనారాయణ ఇక లేరనే లోటు కుటుంబాన్ని కలిచివేస్తున్నా.. "నీ కుటుంబానికి మేమున్నాం" అంటూ ఆయన స్నేహితులు చూపిన ఆప్యాయత అందరి హృదయాలను తాకింది.జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి చెందిన కంసలి లక్ష్మీనారాయణ స్నేహితులు ఆయన జ్ఞాపకాలను హృదయంలో నింపుకుని, కుమార్తె వినీల వివాహాన్ని తమ ఇంటి శుభకార్యంలా భావించారు. పెళ్లికి ముందు రోజు వధువుకు పుస్తెలు, మెట్టెలు, పెళ్లి వస్త్రాల కోసం రూ.55 వేల విలువైన సహాయాన్ని అందించడంతో పాటు రూ.1,53,000 నగదును కుటుంబానికి అందజేశారు. ఆ, సహాయం కేవలం ఆర్థిక భరోసానే కాదు.. ఆ కుటుంబానికి తామంతా అండగా ఉన్నామనే ఆత్మీయ హామీగా నిలిచింది.పెళ్లి అనంతరం వధూవరుల ఇంటికి వెళ్లిన మిత్రబృందం వారిని ఆశీర్వదించింది. "నాన్న లేరనే బాధను మనసులో పెట్టుకోకు.. నీకు మేమంతా ఉన్నాం.. ధైర్యంగా ముందుకు సాగాలి" అంటూ వినీలకు మనోధైర్యం నింపారు. ఆ క్షణాల్లో కనిపించిన అనుబంధం అక్కడున్న ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురిచేసింది.తండ్రి స్థానంలో నిలబడి కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ఆశీర్వాదాల మధ్య వధువుకు మంచి చీర తీసుకోమంటూ మరికొంత నగదును అందించి ఘనంగా మెట్టినింటికి సాగనంపారు. ఆనందం, ఆవేదన, ఆప్యాయత కలిసిన ఆ దృశ్యాలు నిజమైన స్నేహానికి, మానవత్వానికి అద్దం పట్టాయి. స్నేహం అంటే కేవలం జ్ఞాపకాల్లో నిలిచిపోవడం కాదని.. అవసర సమయంలో అండగా నిలబడటమేనని ఈ మిత్రబృందం మరోసారి చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో స్నేహబంధు సభ్యులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా చేయాలి

- మంత్రి పొంగులేటికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వినతి
- రాజాపూర్, ఊర్కొండ తహసీల్దార్ కార్యాలయాలకు భవనాలు
- కావేరమ్మపేటలో మహిళా సంఘాలకు స్థలం కేటాయించాలని



జడ్చర్ల,(విజన్ ఆంధ్ర)మే 07:జడ్చర్లను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. జడ్చర్ల ప్రజలు చిరకాలంగా రెవెన్యూ డివిజన్ కోసం ఎదురుచూస్తున్నారని, ఇందుకు అన్ని అర్హతలు ఉన్నాయని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో పలుమార్లు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వినతి పత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. అదేవిధంగా రాజాపూర్,

2 పేజీలో...

## విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

– కేంద్ర విపత్తు నిర్వహణ లీడ్ కల్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహల్




వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో మే 07::భవిష్యత్తులో ఎలాంటి విపత్తులు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని కేంద్ర విపత్తు నిర్వహణ లీడ్ కల్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహల్ స్పష్టం చేశారు.

## అకాలవర్షానికికోతకొచ్చిన వరి పంటనేలపాలు..



ఊట్కూర్ లో అకాల వర్షానికి నేలరాలిన వరి పంట.

ఊట్కూర్, మే 7 ( విజన్ ఆంధ్ర): అకాల వర్షం, ఈదురు గాలులకు కోతకొచ్చిన వరి పంట నేలపాలు కావడంతో రైతులకష్టం వర్ణనాతీతం. ఊట్కూర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు కింద పాతపేట వీధికి చెందిన ఉషప్ప, రామచందర్ వరి పంటను సాగు చేశారు. వరి పంట కోతకు రావడంతో సాగు చేసిన పంటపై ఎంతో ఆశగా ఉండగా బుధవారం రాత్రి కురిసిన ఈదురు గాలులు వర్షానికి వరి పంట నేలకూలడంతో వడ్లురాలిపోయాయి. ఉష మూడు ఎకరాల్లో, రామచందర్ ఎకరా పొలంలో వరి పంట చేశారు. అకాల వర్షం ఈదురు గాలులకు వరి పంట నేలరాలడంతో పంట నష్టం వాటిల్లిందని వాపోయారు. ప్రభుత్వం వరి పంట నష్టపోయిన తమను ఆదుకోవాలనికోరారు. వరి పంట నేలరాలిన విషయం మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. వరి పొలాన్ని పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు ఏవో గణేష్ రెడ్డి తెలిపారు.

## జనగణన అవగాహన కోసం నాగర్‌కర్నూల్‌లో మార్నింగ్ వాక్

- జనగణన ర్యాలీలో పాల్గొనాలని ప్రజలకు పిలుపు
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



నాగర్‌కర్నూల్ ,(విజన్ ఆంధ్ర) మే 07: జిల్లాలో 2027 జనగణన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి సిబ్బందికి నాలుగు విడతల్లో సమగ్ర శిక్షణ తరగతులు విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం

2 పేజీలో...

## రైతాంగాన్ని దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం-బిఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో మే 07:వనపర్తి మార్కెట్ యార్డులో వరి ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో పోసి నెల రోజులు అవుతున్న నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదనీ మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ ఆరోపించారు. ధాన్యం నెల రోజులల్లో సేకరించాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం ఐదు వేల మెట్రిక్ టన్నులు మాత్రమే

2 పేజీలో...

1 పేజీ తరువాయి

## రైతాంగాన్ని దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం-

### బిఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

సేకరించారని ప్రభుత్వం వైపల్యం అన్నారు. గట్టు యాదవ్ మాట్లాడుతూ ధాన్యం కొనకపోతే బరసా ఆధ్యర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల కొనుగోలు కేంద్రాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వడదెబ్బ కు గురి అయ్యి అనారోగ్యాలకు గురవుతున్నారనీ అన్నారు.వరి ధాన్యం తేమ 17శాతం ఉండాల్సి ఉండగా ఎక్కువగా ఎండి 9 శాతానికి వస్తుందన్నారు.తేమ పూర్తిగా తగ్గితే బియ్యం నూక అవుతుందన్నారు.రాత్రి పగలు ఇక్కడే ఉండాల్సి వస్తుందనీ,కొనుగోలు కేంద్రాల దగ్గర ఎవరు పట్టించుకోవడంలేదు ఎండలు ఎక్కువగా ఉన్నాయి తాగడానికి కనీసం నీళ్ల సదుపాయం కూడా లేదన్నారు. ఉరుములు మెరుపులు వస్తున్నాయి వర్షం వస్తే ధాన్యం మొత్తం తడిసిపోతుందని భయంగా ఉందనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హమాలీల కొరత ఉందనీ, బీహార్ వాళ్ళను తెచ్చుకోమని చెప్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రఘువరన్ రెడ్డి, వెంకట సాగర్, దేగ మహేశ్వర్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శోభ కృష్ణ, ఉప సర్పంచ్ నాగన్న, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రసూతి భవనాన్ని సందర్శించిన సర్పంచ్



చారకొండ,మే 7(విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని ప్రసూతి భవనం పై కప్పు దెబ్బతిని పై పెచ్చులు రాలిపోతున్న విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ ప్రసూతి భవనాన్ని గురువారం నాడు సందర్శించాడు.ఆశా వర్కర్ల విన్నపం మేరకు భవనాన్ని పరిశీలించి,వెంటనే మరమ్మత్ పనులకు అనుమతిచ్చారు. సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ భవనంపై వేగవంతమైన నిర్ణయం తీసుకోవడంపై సర్వత్రా ప్రజలు ఆశా వర్కర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుండె విజేందర్ గౌడ్ మాట్లాడుతూ.... గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. గ్రామం అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. గ్రామ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం తన బాధ్యతని చారకొండ గ్రామా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

1 పేజీ తరువాయి

## జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా చేయాలి

ఊర్కొండ మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నూతన భవనాలు నిర్మించాలని కోరారు. జడ్చర్లలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కూడా సొంత భవనాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు జడ్చర్ల పట్టణం కావేరమ్మపేటలో సర్వే నెంబర్ 434లో గల 2000 గజాల ప్రభుత్వ స్థలాన్ని స్వయం సహాయక మహిళా సంఘాలకు కేటాయించాలని కోరారు. ఆ స్థలంలో మహిళా సంఘాలు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకుంటాయని మంత్రికి వివరించారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన విజ్ఞప్తులపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా చేయడం సహా పేర్కొన్న అన్ని అంశాలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.


1 పేజీ తరువాయి

## జనగణన అవగాహన కోసం నాగర్‌కర్నూల్‌లో మార్నింగ్ వాక్

ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభమయ్యే తొలి విడత ఇంటింటి జనగణన కార్యక్రమంలో పాల్గొనే 1,567 మంది ఎన్యూమరేటర్లు, 274 మంది సూపర్వైజర్లకు పకడ్బందీగా శిక్షణ అందించినట్లు ఆయన పేర్కొన్నారు. జనగణన నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, సిబ్బంది పూర్తిగా సిద్ధంగా ఉన్నారని ప్రజలు ఈ నెల 10వ తేదీలోగా స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేసి జనగణన కార్యక్రమానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జనగణనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 8వ తేదీ శుక్రవారం ఉదయం 6:30 గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ క్రీడా మైదానం నుంచి మార్నింగ్ వాక్ మరియు అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

### జాతీయస్థాయిలో

## బంగారు,వెండి,కాంస్య పథకాలు సాధించిన మేకలహేమలతకు సన్మానం



మక్తల్, మే 7(విజన్ ఆంధ్ర): మక్తల్ యాదవ నగర్ కు చెందిన మేస్త్రి మేకల ఆంజనేయులు మణెమ్మ ఏకైక కూతురు హేమలత ఊట్కూర్ బాలికల గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతూ, విశ్రాంత పీఈటి బి.గోపాలం దగ్గర శిక్షణ పొంది, 2025 ఆగస్ట్ రెండో వారంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొని క్రీడా ప్రతిభని చాటి జాతీయస్థాయి క్రీడలకు ఎంపికై,2025 ఆగస్టు చివరి వారంలో బీహార్ రాష్ట్రం బుద్ధ గయ లో జరిగిన జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొని వెండి పతకము సాధించినది. అలాగే గత జులైలో హైదరాబాదులో జరిగిన అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ పది కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో పాల్గొని నాలుగో స్థానం పొంది ప్రశంసా పత్రం పొందినది. అలాగే 2026 గత మార్చి 1న సిద్దిపేట జిల్లా కేంద్రం అడవిలో జరిగిన రాష్ట్రం నలుమూలల నుండి 86 మంది పాల్గొన్న పది కిలోమీటర్ల మౌంటెన్ సైకిలింగ్ పోటీలలో నారాయణపేట జిల్లా నుండి హేమలత పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం పొంది వెండి పతకం, ప్రశంసా పత్రం పొందిన సందర్భంగా నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోచ్ బి గోపాలం, కోళ్ల వెంకటేష్ జాతీయస్థాయిలో బంగారు ,వెండి ,కాంస్య పథకాలు సాధించిన మేకల హేమలతను, తల్లిదండ్రులను ఈనెల 7న మక్తల్ యాదవ నగర్ లోని గోపాలస్వామి గుడి ఘనంగా సన్మానించి అభినందించారు. అలాగే కోచ్ బి గోపాలం ను హేమలత తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని స్పోర్ట్స్ కోటాలో పై చదువుల కొరకు, ఉద్యోగాల కొరకు సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హేమలత తల్లిదండ్రులు మేకల ఆంజనేయులు మణెమ్మ, కోళ్ల వెంకటేష్, గుంతల శివకుమార్, మేస్త్రి జి. శివకుమార్, మూర్తి, కురువ బుడ్డప్ప, కావలి మన్నెమ్మ, పాల్గొన్నారు.

## BC గురుకుల పాఠశాలల్లో బ్యాక్‌లాగ్ సీట్ల ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో మే 07: మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల 6, 7, 8 మరియు 9 తరగతుల బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకై నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలైనట్లు సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 263 బ్యాక్‌లాగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థులు తమ ఫలితాలను టీజీసెట్ ఎంజేపీటీబీసీరెస్ అధికారిక వెబ్‌సైట్‌లలో చూసుకోవచ్చునీ తెలిపారు. మెరిట్ సాధించిన విద్యార్థులకు సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్స్ ద్వారా వ్యక్తిగతంగా ఫోన్ కాల్స్ ద్వారా సమాచారం అందించబడుతుందన్నారు.ఎంపికైన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి, ఒరిజినల్ ధ్రువపత్రాలతో సర్టిఫికెట్స్ మే 11, 2026న ఉదయం 8:30 గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఉయ్యాలవాడ దీజ గురుకుల పాఠశాలలో రిపోర్ట్ చేయాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా =జూ వి. శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలియజేశారు.

## 'వైన్స్' సిండికేట్ దందా..యాజమాన్యల ఇష్టరాజ్యం...వినియోగదారుల ఆందోళన

- బెల్ట్ షాపులకే మద్యం కేటాయింపు..సామాన్యులకు తప్పని తిప్పలు
- కూల్ బీర్ల కోసం కటకట.. నిలదీస్తే యజమాని దురుసు ప్రవర్తన
- మణికంఠ వైన్స్‌కు తాళం వేసిన వినియోగదారులు




చారకొండ,మే07(విజన్ ఆంధ్ర):చారకొండ మండల కేంద్రంలో మద్యం విక్రయాల తీరు వివాదాస్పదంగా మారింది.వైన్స్ యజమానులు సిండికేట్‌గా మారి సామాన్య వినియోగదారులకు ఇబ్బంది కల్గిస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా ఒక వైన్స్‌ను కేవలం బెల్ట్ షాపులకే పరిమితం చేయడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం వైన్స్‌కు తాళం వేశారు.

అసలేం జరిగిందంటే..


మండల కేంద్రంలో రెండు వైన్స్‌లు ఉన్నప్పటికీ,యజమానులు కుమ్మక్కై సిండికేట్ గా మారి ఒకే చోట విక్రయాలు జరుపుతున్నారు.రెండో వైన్స్ నుండి కేవలం గ్రామాల్లోని బెల్ట్ షాపులకు మాత్రమే స్టాక్ తరలిస్తున్నారు. ప్రస్తుతం ఎండలు ముదురుతుండటంతో బీర్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. అయితే,ఒక్క షాపులోనే అమ్మకాలు సాగిస్తుండటంతో కూల్ బీర్ల కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని,దీంతో అధిక ధరలు వెచ్చించి బెల్టు దుకాణాలలో కొనుగోలు చేయాల్సి వస్తుందని వినియోగదారులు మండిపడుతున్నారు.

### యజమాని తీరుపై ఆగ్రహం..

నిబంధనల ప్రకారం రెండు వైన్స్ లలో మద్యం విక్రయించాలని కేవలం ఒక వైన్స్ లో రిటైల్ గా మరొక వైన్స్ లో బెల్టు దుకాణాలకు విక్రయిస్తున్నారని.. ఎందుకు రెండు వైన్స్ లలో బీర్లు విక్రయించడం లేదని సిబ్బందిని స్థానికులు ప్రశ్నించగా,వారు యజమానితో మాట్లాడాలని సూచించారు.వినియోగదారులు యజమానితో ఫోన్లో మాట్లాడగా సమస్యను పరిష్కరించాల్సింది పోయి వారిపై దురుసుగా ప్రవర్తించడంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మణికంఠ వైన్స్ కు తాళం వేసి ఆందోళన చేశారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వినియోగదారులతో మాట్లాడి ఏదైనా ఫిర్యాదు ఉంటే చట్టపరంగా వెళ్లాలని,షాపులు మూయించడం సరికాదని సూచించి సిబ్బందితో తాళాలు తీయించారు.అనంతరం పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి,సిండికేట్ దందాను అరికట్టి,సామాన్య వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.

1 పేజీ తరువాయి

## విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి



కేంద్ర, రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోడానికి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఎలా ఉంటుందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో అకస్మాత్తుగా భారీ వర్షాలతో వరదలు రావడం, పరిశ్రమల్లో భారీ అగ్ని ప్రమాదాలు జరగటం, అడవుల్లో మంటలు చెలరేగడం, రోడ్డు, రైలు ప్రమాదాలు జరిగినప్పుడు జిల్లా యంత్రాంగం ఏ విధంగా వ్యవహరించాలి, ప్రాణ నష్టం జరుగకుండా, క్షతగాత్రులను ఏ విధంగా రక్షించాలి అందుకు కమ్యూనికేషన్ వ్యవస్థ ఏవిధంగా ఉండాలి అనేది సంబంధిత శాఖల అధికారులు తమ బాధ్యతల పై టేబుల్ ఎక్సర్సైజ్ చేయాలని సూచించారు. మే, 15 వరకు టేబుల్ ఎక్సర్సైజ్ నిర్వహించి మే, 18వ తేదీన మాక్ డ్రిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. సంబంధిత శాఖల అధికారులు తమ బాధ్యతలు ఏంటి వాటిని ఏవిధంగా నిర్వర్తించాలి అనే విషయాలను టేబుల్ వర్క్ ద్వారా నేర్చుకోవడమే కాకుండా ప్రాక్టికల్ గా చేస్తేనే ప్రమాదాలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 13 జిల్లాలను వరద ప్రమాద జిల్లాలు గాను, 5 జిల్లాలను పరిశ్రమల ప్రమాద జిల్లాలు గాను, అటవీ ప్రాంతం అధికంగా ఉన్న జలాల్లో అగ్ని ప్రమాద జిల్లాలుగా గుర్తించినట్లు తెలిపారు. హైదరాబాద్ ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, సెక్రెటరీ హరిచందన దాసరి, వనపర్తి జిల్లా నుండి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, జడ్పీ సి ఈ ఓ యాదయ్య, సి.పి. ఒ హరికృష్ణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి. ధర్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యము చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

● పిఎసిఎస్ అధ్యక్షులు క్యామ వెంకటేష్



గట్టు, మే 07(విజన్ ఆంధ్ర):గట్టు మండలం పరిధిలోని మిట్టదొడ్డి గ్రామంలో జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం లిమిటెడ్, ఆధ్వర్యంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు గట్టు పిఎసిఎస్ అధ్యక్షులు క్యామ వెంకటేష్ మండల మాజీ ఎంపీపీ జె. విజయ్ కుమార్ గురువారం వరి ధాన్యము కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో కరువు కాటకా లకు నిలయంగా ఉండేది కానీ గత పది సంవత్సరాల నుండి ఇప్పుడిప్పుడే రైతులు అభివృద్ధి చెందడం జరుగుతుంది. గతంలో కూడా రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వమే కొనుగోలు చేసేదని అన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలోనే మద్దతు ధర 2389/- రూపాయలు కొనుగోలు చేయడం జరిగింది తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్మి కొనుగోలు కేంద్రానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మిట్టదొడ్డి సర్పంచ్ పార్వతమ్మ, చాగదోన సర్పంచ్ విరేష్ స్వామి, ముచోనిపల్లి సర్పంచ్ గోవిందమ్మ, వీరాంజనేయులు సింగిల్ విండో డైరెక్టర్లు మహేశ్వర్ రెడ్డి ,తిమ్మప్ప, మాజీ సర్పంచులు నర్సింలు, షఢిక్, అంతంపల్లి సర్పంచ్ శంకరమ్మ, దానప్ప, తుమ్మలపల్లి రవి నాయుడు, మాజీ ఎంపీటీసీలు కే నాగరాజు, సునందు, నాయకులు సోమశేఖర్, శివప్ప, రంగన్న, పోతుల తిమ్మప్ప, లింగన్న ,నర్సింలు, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

# చారకొండ సింగిల్ విండో చైర్మన్ గా గురువయ్యగౌడ్ బాధ్యతల స్వీకరణ

చారకొండ,మే 7(విజన్ఆంధ్ర):చారకొండ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా మళ్లీ బీఆర్ఎస్ నేత జెల్ల గురువయ్యగౌడ్ గురువారం బాధ్యతలుస్వీకరించారు.సందర్భంగా చైర్మన్ గురువయ్యగౌడ్ మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధికి అంకితభావంతో పని చేసి లాభాల బాటలో నడిపించేందుకు కృషి చేస్తానని చెప్పారు.అందరి సమిష్టి కృషితో రైతులకు మెరుగైన సేవలను అందించడంతో పాటు రైతులకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పాటుపడుతానన్నారు.అనంతరం పాలకవర్గాన్ని చారకొండ సర్పంచ్



గుండె విజేందర్ గౌడ్,ఉపసర్పంచ్ మల్లేశ్ పాటు బీఆర్ఎస్ నాయకులు గజ్జెయాదయ్యగౌడ్, నరేందర్ రెడ్డి,కొండల్, సలీం,చండీశ్వర్,సవారిశ్రీను,రమేశ్, సత్యం,పాండు,ఖలీల్,నారయ్య,ఆనంద్, యాదగిరిగౌడ్,మహేశ్,శివగౌడ్, సరిరాంనాయక్,సత్తయ్యగౌడ్, వెంకటయ్య,సవారి జంగయ్య,పలువురు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,డైరెక్టర్లు కొండలయ్య,జగన్,రమేశ్, రాములమ్మ,పాండునాయక్,సత్యం, రాజన్న,పర్వతాలు,నిర్మల్ రావు,ఇన్చార్జీ సీఈవో భీమయ్య,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామరాజ్యాన్ని ఆదర్శంగా తీసుకుని బిజెపిపాలన.

ఊట్కూర్, మే 7 ( విజన్ ఆంధ్ర): బిజెపి దేశ సమగ్రత బావి తరాల కోసం ప్రత్యేకంగా కృషి చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ పేరుతో నిర్వహిస్తున్న ప్రశిక్షణ మహా అభియాన్ 2026కార్యక్రమం జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, ప్రశిక్షణ ఇన్చార్జి జి. రమేష్ సర్పంచ్ రేణుక భరత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాల కోసం దేశ హితం కోసం కృషి చేస్తుందని భారతదేశ అస్తిత్వాన్ని కోల్పోకుండా ప్రతి ఒక్కరిని సంఘటితం చేస్తుందని దేశ ధర్మరక్షణ కోసం పాటుపడడంతోపాటు రామరాజ్యాన్ని ఆదర్శంగా తీసుకుంటుందన్నారు. మోడీ హయాంలో ఆయుధ శక్తిని పెంచడంతోపాటు 12 ఏళ్ల పాలనలో అవినీతి రహిత పాలనే లక్ష్యంగా కృషి చేస్తూ సనాతన ధర్మాన్ని కాపాడుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర నాయకులు భాస్కర్, విజయ్ కుమార్, జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ కృష్ణయ్య గౌడ్, సర్పంచులు వార్డు సభ్యురాలు మండల ప్రధాన కార్యదర్శిలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

● మూడు రోజుల్లో రైతు ఖాతాల్లో డబ్బులు



పెబ్బేరు, మే 7(విజన్ ఆంధ్ర):పెబ్బేరు మండల పరిధి లోని శాఖాపూర్ లో గురువారం సర్పంచ్ కెన్ నిఖిత కావలి గోవిందు నాయుడు ఆధ్వర్యంలో, సింగల్ విండో ద్వారా శాసనసభ్యులు మెఘారెడ్డి గారి ఆదేశానుసారం గురువారం రోజు వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు వడ్లు అమ్మకాలను త్వరగా పూర్తి చేసుకోవాలని, పిలుపునిచ్చారు రైతుల ఖాతాలో కూడా డబ్బులు త్వరగా రెండు, మూడు రోజుల్లో పడతాయని పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ కోదండరాంరెడ్డి వైస్ చైర్మన్ జక్కుల ఆంజనేయులులి మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ సింగల్ విండో చైర్మన్ వైస్ చైర్మన్ ఏపీఎం వెంకట్ వనపర్తి యువ నాయకులు రంజిత్ కుమార్ యుగంధర్ రెడ్డి శాఖాపూర్ కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు జక్కుల శ్రీనివాసులు ఉపసర్పంచ్ పెండెం తిరుపతి సీనియర్ నాయకులు ఉప్పరి కృష్ణయ్య,వార్డ్ మెంబర్స్ కుమ్మరి శంకర్ కడుకుంట్ల శ్రావణ్ , చెన్నకేశవ్ గొల్ల రామకృష్ణ మేకల శ్రీనివాస్ యాదవ్ మండ్ల ప్రవీణ్ కుమ్మరి వెంకటేష్ మైను తెలుగు రాముడు మరియు ఐకేపీ ఉద్యోగులు సీసీలు మౌనిక రమాదేవి గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు ప్రమీల ఎల్లమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెక్పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండాలి.

- పశువుల అక్రమ రవాణా, వరి ధాన్యం అరికట్టాలి
- డీఎస్పీ నల్లపు లింగయ్య



మక్తల్, నారాయణపేట, మే 7 ( విజన్ ఆంధ్ర): రబి సీజన్ లో వరి కొనుగోళ్ల సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు అక్రమంగా ధాన్యం రాకుండా నిరోధించేందుకు, అలాగే బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి జిల్లా పరిధిలో మొత్తం ఏడు చెక్పోస్టను ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు.ఈ సందర్భంగా కర్ణాటక, నారాయణపేట బోర్డర్ లోని కృష్ణ బోర్డర్ చెక్పోస్టును డిఎస్పీ నల్లపు లింగయ్య తనిఖీ చేసి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులను, సిబ్బందిని పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనాల పూర్తి వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైతే వీడియో రికార్డింగ్తో తనిఖీలు కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా సరిహద్దు మార్గాలన్నింటిపై నిరంతర నిఘా ఉంచి, గ్రామీణ మార్గాలు సహా అన్ని ప్రవేశ దారుల్లో తనిఖీలు కట్టుదిట్టం చేయాలని తెలిపారు. అక్రమంగా వరి ధాన్యం రాకుండా, పశువుల అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు.ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో చెక్పోస్ట్ల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తగినంత మంచినీరు తీసుకోవాలని, వేడి నుండి రక్షణ కోసం జాగ్రత్తలు పాటించాలని సూచించారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని డీఎస్పీ స్పష్టం చేశారు. డీఎస్పీ తో పాటు కృష్ణ ఎస్సై ఎస్ యం నవీద్ ఉన్నారు.

నారాయణపేట మండల పరిధిలోని జలాల్పూర్ సమీపంలో ఏర్పాటు చేసిన బోర్డర్ చెక్పోస్ట్ను నారాయ ణపేట సీఐ శివశంకర్ గురు వారం ఆక స్మికంగా తనిఖీ నిర్వహించారు.కర్ణాటక -- నారాయణపేట సరిహద్దు ప్రాంతాల మధ్య వరి ధాన్యం అక్రమ రవాణా జరగకుండా నిరోధించడంతో పాటు, బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు బోర్డర్ వద్ద ప్రత్యేక చెక్పోస్ట్ ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు.ఈ తనిఖీలలో నారాయణపేట పేట ఎస్ఐ-2 గాయత్రి , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్వాహకులు యజమాను లు కలిసి రైతులను నిలువు దోపిడీ చేస్తున్న పట్టించుకోని అధికారులు

-గోవింద్ రాజ్ సిపిఎం జిల్లా నాయకులు

మక్తల్, మే 7 (విజన్ ఆంధ్ర) : రైస్ మిల్లులు యజమానులు, కొనుగోలు కేంద్రాలను తమ గుప్పిట్లో- ఉంచుకొని రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి ఆర్ గోవింద్ రాజ్ విమర్శించారు. గురువారం రోజు మక్తల్ మున్సిపల్ పరిధిలో చందాపూర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి



పరిశీలించి,రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు పడుతున్న బాధలను సిపిఎం దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు.40 కేజీల బస్తా నుంచి మూడు నుండి నాలుగు కిలోల తరుగు తీస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రం కు దాన్యం తెచ్చిన రైతు వారం రోజులు పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. నిబంధనల ప్రకారం కాళీ బస్తా బరువు కు 600 గ్రాములు తరుగు తీయాల్సిన నిర్వాహకులు కొనుగోలు కేంద్రం వద్ద కిలన్నర, రైస్ మిల్ తమ దగ్గర తూకం చేస్తూ మరో కిలోనర 100 బస్తాలకు మరో 40 కేజీల బస్తాలు అదనంగా తీసుకుంటున్నారని మొత్తం మూడు కిలోల చొప్పున ధాన్యమును తీసుకుంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న నిర్వాహకులతో రైస్ మిల్ యజమానులు కుమ్మక్కై రైతులను నిరుదోపిడి చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. గత సంవత్సరం లో లేవీ బకాయి పడ్డ రైస్ మిల్లులు యజమానులపై నేటికీ తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం కదలాలని ఆరుగాళ్లం రైతు దగపడకుండా చూడాలని కోరారు. రైతులకు వెంటనే గన్ని బ్యాగులు పంపిణీ చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన అధికారులకు కోరారు. మే 11న నారాయణపేట్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.శివ రైతు సంఘం మండల నాయకులు,కే. అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ వీఓఏల పోరుబాట.. వినతి పత్రం అందజేత




కల్వకుర్తి, (విజన్ ఆంధ్ర) మే 7:ఐకేపీ వీఓఏల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కల్వకుర్తిలో గురువారం పోరుబాట చేపట్టారు. కల్వకుర్తి మండల స్వయం సహాయక సంఘాల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్ ఆధ్వర్యంలో ఏపిఎం చంద్రయ్యకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 18వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. వీఓఏలకు కనీస వేతనం రూ.20 వేలుగా నిర్ణయించాలని, సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హత కలిగిన వీఓఏలను సీసీలుగా నియమించాలని, ట్యాబ్ సౌకర్యం కల్పించి 58 జీవోను సవరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీఓఏలు రాణి, రేణుక, శారద, కవిత, మమత, వెంకటమ్మ, ఎల్లయ్య, సైదులు, వీరస్వామి, వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వయోపరిమితి 46 ఏండ్లకు పెంచాలని కోదండరామ్ కు విజ్ఞప్తి

నారాయణపేట ప్రతినిధి మే 7 (విజన్ ఆంధ్ర): తెలంగాణ జేఏసీ కన్వీనర్, ఎమ్మెల్సీ కోదండరామ్ కు ఉద్యోగాల భర్తీ కి వయోపరిమితి 46 ఏండ్లకు పెంచాలని తెలంగాణ ఉద్యమ నాయకుడు అవార్డు గ్రహీత హెచ్. నర్సింహా ఫోన్ చేసి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పది సంవత్సరాలు నోటిఫికేషన్స్ లేవని, వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో 10 ఏండ్లు బీ ఆర్ యస్ ప్రభుత్వం నోటిఫికేషన్స్ వేసిన సకాలంలో భర్తీ చేయక పోవడం వల్ల 20 ఏండ్లు నిరుద్యోగులు ఉద్యోగాలు రాక నష్టపోయారని వివరించారు . మంత్రుల మరియు ముఖ్యమంత్రి దృష్టికి నిరుద్యోగులకు జరిగిన అన్యాయం తెలియజేసి వయోపరిమితి 10 ఏండ్లు పెంచేవిధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ నిరుద్యోగులు నష్టపోకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి న్యాయం చేస్తాని తెలిపిపారని అన్నారు.

## నవాబుపేటలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు



జడ్చర్ల /నవాబ్ పేట,(విజన్ ఆంధ్ర ), మే 7:నవాబుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి రుణాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం మండల వ్యాప్తంగా మొత్తం 122 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 106 మంది దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. జయరాం నాయక్, ఎంపీవో భద్రు నాయక్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి సురేందర్, ఏపీఎం శ్రీహరి, ఎస్బీఐ నవాబుపేట బ్రాంచ్ మేనేజర్ శరత్ చంద్ర, ఎస్బీఐ కొల్లూరు ఫీల్డ్ ఆఫీసర్ సమరసింహారెడ్డి, టీజీబీ నవాబుపేట మేనేజర్ వరప్రసాద్, ఆఫీస్ సూపరింటెండెంట్ గోవింద రెడ్డి పాల్గొన్నారు. ఇంటర్వ్యూల సందర్భంగా అధికారులు దరఖాస్తుదారుల నుంచి ప్రతిపాదిత యూనిట్ల వివరాలు, అనుభవం, ప్రాజెక్ట్ రిపోర్టులు సేకరించారు. లబ్ధిదారుల అర్హతలను పరిశీలించి, పథకం మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు. రుణం మంజూరైన తర్వాత సద్వినియోగం చేసుకోవాలని, సకాలంలో వాయిదాలు చెల్లించాలని సూచించారు. ఎంపీవో భద్రు నాయక్ మాట్లాడుతూ, ఇంటర్వ్యూల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామని, అర్హత సాధించిన లబ్ధిదారుల జాబితాను త్వరలో బ్యాంకులకు పంపిస్తామని తెలిపారు. బ్యాంకు అధికారులు స్పందిస్తూ, గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేసి అర్హులకు రుణాలు అందజేస్తామని పేర్కొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి

: డిఫెన్స్ కౌన్సెల్ కె. లక్ష్మీపతి గౌడ్




నారాయణపేట ప్రతినిధి, మే 7 (విజన్ ఆంధ్ర): :రైతులు సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని నారాయణపేట చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ లక్ష్మీపతి గౌడ్ సూచించారు.నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువా రం లక్ష్మిపురం, చిన్నజట్రం గ్రామలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ విజ్ఞాన సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ హాజరైన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ "రైతు లేకపోతే దేశం లేదు" అంటారు. వ్యవసాయం అంటే కేవలం పంటలు పండించడం మాత్రమే కాదు, ఇది ఒక సంస్కృతి, జీవన విధానం అన్నారు. మనకు కావాల్సిన ఆహారాన్ని అందించేది వ్యవసాయమే. రైతులు తమ పంట పొలాల యొక్క భూసార పరీక్షలు చేయించుకొని, పంటల బీమా చేయించి, నష్టాలను అధిగమించవచ్చని తెలి పారు. నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకంటే నష్ట పరిహారం పొందే వెసలుబా టు ఉంటుందని చెప్పారు. బాల్యవివాహాలు, బాలకా ర్మిక చట్టాలు, ఆడ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం నేరమని తెలి పారు. పిల్లలకు చిన్నతనం నుండి మంచి రక్షణ మరియు విద్యావకాశాలు కల్పిస్తే, వారి భవిష్యత్తు (దేశ భవిష్యత్తు) సురక్షితంగా ఉంటుంది అని అన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి భానుచందర్ ,సర్పంచ్ మమత , పంచాయితీ కార్యదర్శి సుజాత, సర్పంచ్ జ్యోతి,కానిస్టేబుల్ శ్యామప్ప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డుపై నిలిపిన డీసీఎంను ఢీకొని వ్యక్తి మృతి

గోపాల్‌పేట(విజన్ ఆంధ్ర),మే07:మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో విషాదం నెలకొంది. రోడ్డుపై అజాగ్రత్తగా నిలిపి ఉంచిన డీసీఎంను బైక్ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు.



బాధితురాలు అనిత తెలిపిన వివరాల ప్రకారం..తాడిపర్తి గ్రామానికి చెందిన ఉందేకోటి మనోహర్ (34) బుధవారం ఉదయం తన బైక్ పై గోపాల్‌పేటలో జరిగిన బంధువుల వివాహానికి వెళ్లారు. వేడుక ముగిసిన అనంతరం రాత్రి 7:30 గంటల సమయంలో తిరిగి ఇంటికి వస్తుండగా, గాజుల కోనేరు వద్ద రోడ్డు పక్కన ఎటువంటి ప్రమాద హెచ్చరికలు లేకుండా ఇండికేటర్లు లేకుండా నిలిపి ఉంచిన డీసీఎం ను వెనుక నుండి ఢీకొన్నారు. ప్రమాదంలో మనోహర్‌కు తీవ్ర రక్తగాయాలయ్యాయి. బంధువులు వెంటనే ఆయనను వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందారు.మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## తెలంగాణ జనసమితి పార్టీ నాల్గవ ప్లీనరీ గోడ పత్రికను విడుదల

–జిల్లా అధ్యక్షులు మొసలి శ్యాం ప్రసాద్ రెడ్డి




నాగర్ కర్నూల్ ,(విజన్ ఆంధ్ర) మే 07: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ జన సమితి పార్టీ నాల్గవ ప్లీనరీ సంబంధించిన గోడ పత్రికలను తెలంగాణ జన సమితి పార్టీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు మొసలి శ్యాంప్రసాద్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 12వ తారీఖున హైదరాబాదులోని జలవిహార్ లో తెలంగాణ జన సమితి పార్టీ నాలుగో ప్లీనరీ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం ఏర్పడ్డ పార్టీ తెలంగాణ జన సమితి పార్టీ అని గలంతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ నాయకత్వంలో విచ్చిన్నమైందని అందుకే 2018లో 2023లో పార్టీతో పొత్తు పెట్టుకోవడం జరిగిందని జన సమితి పార్టీ ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తుందని ఆర్టీసీ కార్మికుల విషయంలో వీఆర్ఏల విషయంలో నిరుద్యోగుల విషయంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగస్తుల విషయంలో ప్రభుత్వానికి సరైన సూచనలను చేయడం జరిగిందని విద్యావంతుడైన కోదండరాంకి విద్యాశాఖ మంత్రి ఇస్తే ఇంకా విద్యలో మెరుగైన సేవలు అందించే విధంగా విద్యావంతుడైన కోదండరాం కృషి చేస్తారని మళ్లీ ఐదు సంవత్సరాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వస్తుందని దానికి తెలంగాణ జన సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రతిపక్షాల కలలు కలలుగానే మిగిలిపోనున్నాయని ప్రజా రంజక మైనటువంటి పాలన కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని కావున తెలంగాణ జన సమితి పార్టీ మద్దతు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని 12వ తారీఖున జరగబోయే తెలంగాణ జన సమితి పార్టీ ప్లీనరీకి తెలంగాణ ఉద్యమకారులు ఆర్టీసీ కార్మికులు సింగరేణి కార్మికులు తెలంగాణ వాదులు సకల జనులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ్ సాగర్ పులేందర్ యాదవ్ మేరాజ్ ప్రేమ్చంద్ జనార్ధన్ విక్రమ్ వినయ్ యాకూబ్ రాజేందర్ రెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా బాలుడు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



అచ్చంపేట,మే 7 (విజన్ ఆంధ్ర): ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడిన సంఘటనలో ఒక బాలుడు మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయలయ్యాయి వివరాలు ఇలా ఉన్నాయి బల్మూర్ మండల కేంద్రాన్నికి చెందిన గడెల కార్తీక్ (13) అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు మరో వ్యక్తి దినేష్ కు తీవ్ర గాయాలయ్యాయి బల్మూరు నుంచి ఆటోలో టెంట్ సామాను తీసుకువెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు వీరిని అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు బల్మూరు ఎస్సై రాజేందర్ సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు అచ్చంపేట ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న బాధిత కుటుంబాలను బల్మూరు మండల పార్టీ అధ్యక్షులు రాంప్రసాద్ గౌడ్ జిల్లా కార్యదర్శి ఖదీర్ తదితరులు వేళ్లి పరామర్శించారు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశి కృష్ణ సహకారంతో కుటుంబాలను ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు.

## ఉపాధి హామీ పథకం కూలీలకు మజ్జిగ పంపిణీ



కొల్లాపూర్, మే 7 (విజన్ ఆంధ్ర):ఉపాధి హామీ పథకం కూలీలు ఎండలో పనిచేసి ఎండ తీవ్రతకు, వడ దెబ్బకు గురి కాకూడదని రామాపురం గ్రామపంచాయతీ పరిధిలోని అడవిలో నీటి గుంతలు తీస్తున్న ఉపాధి హామీ కూలీలకు గురువారం మజ్జిగ, ఓ.ఆర్.యస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన పని ముట్లు, టెంట్, మంచి నీటి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఉపాధి కూలీలు ఎండలో పనిచేసే ఇబ్బందులు గమనించానని.. వారికి తన వంతుగా ఏదో ఒకరకంగా సేవ చేయాలనే ముందుకు రావడం జరిగిందని, ప్రతి రోజు 100 రోజుల పని చేసే కూలీలు పడుతున్న కష్టాని చూసి చలించి ఎండకు ఇబ్బంది పడకుండా ఉండేందుకు మా వంతు సహాయంగా మండలంలోని 18 గ్రామపంచాయతీలో పనిచేసే ఉపాధి కూలీలకు మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుల ఫోరం గౌరవ సలహాదారుడిగా మద్దిలేటి

అయిజ, మే 07(విజన్ ఆంధ్ర):అయిజ పట్టణ కేంద్రంలో గురువారం



దళిత జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు కాశపోగు జాన్ మద్దిలేటి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దళిత జర్నలిస్టుల ఫోరం గౌరవ సలహాదారునిగా మద్దిలేటి ని ఎంపిక చేశారు. అనంతరం ఆయనను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల యూనియన్ కు తనవంతుగా అన్ని విధాల ముందు ఉంటానని అన్నారు.తనమీద ఉన్న నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మల్లికార్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డిఆర్ శ్రీకాంత్, జర్నలిస్టు హెచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఏకశిలా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ప్రారంభం

జడ్చర్ల, (విజన్ ఆంధ్ర), మే 7:స్థానిక పీవీఆర్ ఎస్టేట్‌లో శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఏకశిలా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీమత్ వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్యులు, ఉభయ వేదాంత ప్రవర్తకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి దివ్య మంగళ శాసనములతో ఈ మహోత్సవాలు జరుగుతున్నాయి. ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ పెరుమాళ్ళ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం విష్వక్సేన ఆరాధన, పుణ్యాహ వాచనం, పూర్ణాహుతి, పంచగవ్యములతో అభిషేకం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం శాంతి పాఠం, ద్వార తోరణ ధ్వజ కుంభ ఆరాధన, హోమాలు నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 9 గంటల 45 నిమిషాలకు శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారి కరకమలములచే యంత్రస్థాపన, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, జరగనున్నాయి. జడ్చర్ల పట్టణ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.